

# కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి

సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం




శుక్రవారం 11 జూలై 2025    పేజీలు : 10

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్ రూమ్ పథకాలలో పక్క ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ లతో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్ కలెక్టర్ ప్రావిణ్య, జిహెచ్ఎంసి కమిషనర్లు పరిశీలించారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు

- నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం
- అందుబాటులో ఉండి వైద్యం అందించాలి
- హాస్పిటల్ చుట్టూ పిచ్చిగడ్డిని తొలగించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- జిల్లా కలెక్టర్ హైమావతి





# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

జగదేవ్ పూర్ : జూలై 10(ప్రజాజ్యోతి) ప్రతి మహిళ డ్వాక్రా మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉండాలని అలి రాజ్ పేట క్లస్టర్ సిసి అనురాధ అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జగదేవ్ పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గొల్ల పల్లి వి ఓ ఏ లు శివ దాస్ రమేష్ గ్రామ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం మహిళా సమైక్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సి సి అనురాధ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠా వేసిందని అన్నారు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళలు ఆర్థిక పురోగతి సాధించేందుకు క్యాంటిన్ లు బస్సులకు యజమానులను చేసి ఆర్ టి సీ కి అద్దెకు ఇవ్వడం, సోలార్ యూనిట్లు అనేక కార్యక్రమాల్లో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా పూరోగాభివృద్ధి చెందాలి వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ల మహిళలు సంఘటితమై ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్, రాష్ట్ర ప్రభుత్వ పెద్ద పీట వేస్తుంది అన్నారు. అంతకు ముందు గ్రామ సంఘ మహిళా భవనాలనందు తోరణాలు కట్టి భవనం ముందు మహిళా సభ్యురాలు ముగ్గులు వేసి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.మహిళా శక్తి పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందజేసె వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పూరోగాభివృద్ధి చెందలన్నారు.మహిళల అభివృద్ధికి వడ్డీలేని రుణాల తో పాటు , భీమా సౌకర్యం,బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసి జీవనోపాదులు కల్పిస్తున్న విధానంపై,స్కూల్ డ్రెస్ లను ఎస్ ఎచ్ జీ మహిళలతో కుట్టించుకుంటున్న అంశాలపై మహిళా శక్తి సంబారాలలో చర్చించరన్నారు.మహిళలు వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా ఎదుగుతున్నరన్నారు. అనంతరం సిసి అనురాధ,వివోఎ శివ దాస్ రమేష్ లను మహిళా అధ్యక్షుల జయమ్మ నరసమ్మ పోచమ్మ ఆశ వర్కర్ పద్మావతి బుక్ కీపర్ నవీన లను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు మాజీ అధ్యక్షులు కొన్నే జెయమ్మ మంజె నర్సమ్మ , ముక్కెర పోచమ్మ వి ఓ ఏ లు శివ దాస్ రమేష్ ఆశ వర్కర్ పద్మావతి సభ్యులు నవీన ప్రియాంక స్వప్న సుశీల లావణ్య ఉప్పలమ్మ దేవేంద్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ లో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మంజూరు చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం



హుస్నాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయాలని కోరుతూ గురువారం పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని మంత్రుల నివాస గృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఒగ్గోజు సదానందం, మాజీ ఏజిపి కన్నోజు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు యెల్లారెడ్డి, సూర్యప్రకాశరెడ్డి, ధీకొండ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

## ప్రైవేట్ పంచాయితీ...

## ఎస్ ఐకి హైకోర్టు వార్నింగ్

హైదరాబాద్ : టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తన 32 ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో ఒక ఎస్ఐ జోక్యం చేసుకుని.. తమను వేధిస్తున్నాడంటూ ఆమె కోర్టుకు విన్నవించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ శిల్పా చక్రవర్తి, ఆమె భర్త జడ కల్యాణ్ యాకయ్య తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు

## సంతకం ఫోర్జరీ చేసి.. హెచ్‌సీఏ అధ్యక్షుడయ్యాడు

జగన్మోహన్ రావు అరెస్టుపై సీఐడీ ప్రకటన

హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావును సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. నకిలీ పత్రాలను ఉపయోగించి ఆయన అధ్యక్ష పదవిని పొందినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్య తీసుకున్నట్లు సీఐడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆయనతో పాటు మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు.సీఐడీ వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించారు. ఈ క్లబ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కవిత, గౌలిపురా క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి సి. కృష్ణయాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌రావుకు అందజేశారు. వాటిని ఆధారంగా చేసుకుని ఆయన హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఆ తర్వాత హెచ్‌సీఏలో నిధుల దుర్వినియోగం జరిగిందని టీసీఏ అధ్యక్షుడు గురువారెడ్డి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో జగన్మోహన్‌రావుకు హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాసరావు, సీఈవో సునీల్ సహకరించినట్లు దర్యాప్తులో తేలిందని సీఐడీ పేర్కొంది. దీంతో జగన్మోహన్‌రావు, శ్రీనివాసరావు, సునీల్, రాజేందర్ యాదవ్‌తో పాటు ఫోర్జరీకి పాల్పడిన కవితను కూడా అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌కు కోడి పంచాయితీ

నల్గొండ : ఒక్కోసారి పోలీసుల ముందుకు వింత కేసులు వస్తాయి. వీటికి కూడా కేసు పెడతారా అంటూ పోలీసులే ఆశ్చర్యపోతుంటారు. ఇప్పుడు నకిరేకల్ పోలీసుల ముందుకు అటువంటి కేసే వచ్చింది. రోజురోజుకు పెరుగుతున్న క్రైమ్ రేట్‌తో పోలీసులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి కేసులతో వాళ్లు బిజీ బిజీగా ఉంటారు. ఈ కేసుల పరిష్కారానికి పోలీసులు నానా తంటాలు పడుతుండగా.. నల్లగొండ జిల్లా పోలీసులకు ఓ వింత కేసు ఎదురైంది. ఈ కేసును ఎలా పరిష్కరించాలో అర్థం కాక ఖాకీలు తలలు పట్టుకుంటున్నారు. ఆ వింత కేసు ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది.

## కొండపోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

-చైర్ పర్సన్ కప్పర అనుగీత

-ఆలయంలో ప్రత్యేక పూజలు, చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరణ



జగదేవపూర్: జూలై 10(ప్రజాజ్యోతి) కొండపోచమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం,దాతలు సహకారంతో కృషి చేస్తానని కొండపోచమ్మ పాలక మండలి చైర్ పర్సన్ కప్పర అనుగీత అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అధికారులు సిద్దిపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి, ఈఓ రవికుమార్ లు చైర్ పర్సన్ తో పాటు పాలక మండలి సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ కప్పర అనుగీత మాట్లాడుతూ..కొండపోచమ్మకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పబ్లిక్ టాయిలెట్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. అమ్మవారికి సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండపోచమ్మ ఎంతో మహిమాన్వితమైన అమ్మవారనిపేర్కొన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి అందరిని కలుపుకొని ముందుకు వెళ్తానని చెప్పారు. అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కొండపోచమ్మ అమ్మవారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతనంగా బాధ్యతలు కొండపోచమ్మ చైర్ పర్సన్ అభినందించారు. అలాగే కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు నూతన పాలక మండలి సభ్యులను సన్మానించారు. అలాగే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజీత రమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు వెంకట్ రాంరెడ్డి, ఆశయ్య, నరేష్, అనసూర్య, తిగుల్ మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా పట్టణ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ ఈవో కిషన్ రావు వెల్లడి




హుస్నాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా దేవాలయ అనివేటి మండపం లో గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా అమ్మవారికి హెూమము, మహా నివేదన, మంత్రపుష్పం, వేద నిర్వహించినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ప్రతి పౌర్ణమికి చండీ హెూమము దేవాలయం నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవాలని ఆయురారోగ్యాలు తో భక్తులు వర్ధిల్లాలని అష్టఐశ్వర్యాలు పొందాలని ఈ కార్యక్రమం చేయడం జరుగుతున్నదన్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, పూదరి లక్ష్మీనారాయణ, వెంకటరమణ, ఆలయ అర్చకులు పరమేశ్వర్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

ఎస్సై మహమ్మద్ గౌస్

**కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 10:** కొల్చారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో షీ టీం పై ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 6303923823,100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.




కార్యక్ర మంలో ఏ ఎస్సై సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి......

**కొల్చారం (ప్రజాజ్యోతి). జులై 10:** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం నాడు గురు పౌర్ణమి పురస్కరించుకొని మండల పరిధిలోని రంగంపేట గ్రామ శివారులోని పవిత్రమైన మదనానంద స్వామి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సమక్షంలో నిర్వహించిన గురు పౌర్ణమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాధవానంద స్వామి నీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనతో కలిగి ఉంటేనే భగవంతుని కృపకు పాత్రులమవుతామని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి రైతులు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా కోరుకున్నట్లు తెలిపారు. రంగంపేట లోనీ ఆశ్రమంతో ఇక్కడి పరిసరా ప్రాంతమంతా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహంతో మంచి ఆధ్యాత్మిక భావంతో విరాజిల్లుతుందని



అన్నారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఆరిగె రమేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వేమారెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, కాశీనాథ్, రమేష్, ఆంజనేయులు, దుర్గప్ప గారి సత్యం గౌడ్, రంగారెడ్డి,మల్ల గౌడ్,రమేష్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 10:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో వెలిసిన శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా స్వామి,శ్రీ షిరిడి బాబా స్వామి సన్నిధిలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వామన శర్మ చేతులమీదుగా జరిగిన హెూమం కార్యక్రమంలో రమణ గౌడ్,వాణి దంపతులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ



ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి బాబా స్వామి,వార్లను ధరించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గురు పౌర్ణమి పర్వదినం కావడంతో శ్రీ గురు పీఠం పరిసరాలన్నీ భక్తులతో భక్తి భావంతో కనిపించాయి.గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురుపిడం సందర్శనకు వచ్చిన భక్తులందరికీ రమణ గౌడ్ దంపతులు అన్నదాన వితరణ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు పబ్బా రమేష్ గుప్తా,దొంతి చంద్ర గౌడ్,మన్సూర్,దుర్గాప్ప గారి అశోక్ గౌడ్,నాగేశ్వరరావు,న్యాయవాది శ్రీనివాస్ గౌడ్,మద్రి మహేందర్ రెడ్డి, కన్యారం దుర్గేశ్,సంతోష్ రెడ్డి,రాజీపేట వెంకటేష్,పార్టీ నాయకులు తాడికొండ శేఖర్ గౌడ్,గైనబైటి శ్రీనివాస్ గౌడ్,రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తా.......

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.......



**కొల్చారం (ప్రజాజ్యోతి).జులై 10:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్ల వేళలా కృషి చేస్తూ ప్రజా సేవకు రాలిగా పని చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాడు మండల పరిధిలో పలు గ్రామాలు చెందిన సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎంఆర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అనారోగ్యాల బారిన పడి అప్పులు చేసి వైద్య ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికీ ముందుండి పోరాటం చేసైనా ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షుడు తూనికపల్లి సంతోష్ రావు, యూత్ ఐకాన్ రవితేజరెడ్డి, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, కోరబోయిన కాశీనాథ్, వేమారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రమేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై నాటు కోళ్ల వ్యాపారం....

ప్రయాణికులకు ఇబ్బంది పెడుతున్న నార్సింగ్ వెళ్లే రోడ్డు....

పట్టించుకోని తాసిల్దార్ మేజర్ గ్రామపంచాయతీ అధికారులు....





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో గురువారం వస్తే చాలు పెద్ద శంకరంపేట్ బస్టాండ్ నుండి నర్సింగ్ వెళ్లే రోడ్ లో నడిరోడ్డుపై నాటు కోళ్ల వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. చుట్టుపక్కల నుండి టు వీలర్ అటోలు ఫోర్ వీలర్ వెహికల్స్ కు ప్రయాణించే రహదారి, దారి ఇవ్వకుండా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది పెడుతున్నారు. నడిరోడ్డుపై ప్రయాణికులకు కోళ్ల వ్యాపారస్తులు పక్కకు తప్పుకోండి అంటే అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు అని ప్రయాణించే ప్రయాణికులు వివరించారు.. గ్రామాల నుండి వచ్చే ప్రజలకు నడకదారి వెళ్లడానికి కూడా ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి పెద్ద శంకరంపేట లో గురువారం కూరగాయల మార్కెట్ సంత జరుగుతుంది. పెద్ద శంకరంపేట్ మండలంలో నర్సింగ్ రోడు గుండా కనీసం 15 గ్రామాల ప్రజలు సంతకు వస్తారు... నడిరోడ్లపై నాటు కోళ్ల వ్యాపారస్తులను తొలగించి ఎక్కడైనా స్థలాన్ని కేటాయించాలని ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఇప్పటికైనా తాసిల్దార్ అధికారులు మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ తగు చర్యలు తీసుకోవాలని పెద్ద శంకరంపేట్ మండల ప్రజలు కోరుతున్నారు....

# రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి......

**కొల్చారం (ప్రజాజ్యోతి). జులై 10:** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం నాడు గురు పౌర్ణమి పురస్కరించుకొని మండల పరిధిలోని రంగంపేట గ్రామ శివారులోని పవిత్రమైన మదనానంద స్వామి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సమక్షంలో నిర్వహించిన గురు పౌర్ణమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాధవానంద స్వామి నీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనతో కలిగి ఉంటేనే భగవంతుని కృపకు పాత్రులమవుతామని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి రైతులు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా కోరుకున్నట్లు తెలిపారు. రంగంపేట లోనీ ఆశ్రమంతో ఇక్కడి పరిసరా ప్రాంతమంతా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహంతో మంచి ఆధ్యాత్మిక భావంతో విరాజిల్లుతుందని



అన్నారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఆరిగె రమేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వేమారెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, కాశీనాథ్, రమేష్, ఆంజనేయులు, దుర్గప్ప గారి సత్యం గౌడ్, రంగారెడ్డి,మల్ల గౌడ్,రమేష్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది

ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

ప్రధానమంత్రి కార్యాలయ అధికారినితో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

లబ్ధిదారులతో అధికారుల ముఖాముఖి

**సంగారెడ్డి , జూలై 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్ రూమ్ పథకాలలో పక్క ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ లతో కలిసి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను ప్రధానమంత్రి కార్యాలయ అధికారిని మన్మిత్ కౌర్ కలెక్టర్ ప్రావిణ్య, జిహెచ్ఎంసి కమిషనర్లు పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గల వసతులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మెరుగైన వసతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు, బ్యాంక్ సౌకర్యాలు, పోస్ట్ ఆఫీస్ ప్రైమరీ ఇంటర్ సెంటర్ అంగన్వాడి కేంద్రం,ప్రభుత్వ పాఠశాలు , ఇతర సౌకర్యాలు , వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు మెరుగైన రవాణా వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2 బీహెచ్ కె కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు బస్సు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. లబ్ధిదారులు తమ వాటాగా పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలని సూచించారు. తమ ఇండ్ల



ఆవరణలో పచ్చని చెట్లు మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆ దిశగా లబ్ధిదారులకు కృషి చేయాలని అన్నారు. అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో మహిళా సాధికారతలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను అధికారులు పరిశీలించారు స్వశక్తితో క్యాంటీన్ నడిపిస్తున్న మహిళలను అభినందించారు. మహిళాసాధికారత ,మహిళలఆర్థిక స్వాలంబనకోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వివిధ వ్యాపారాలలో రాణించడానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ ఏం .చైతన్య కుమార్ , జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీదేవి , సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి , తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్, గృహనిర్మాణ శాఖ అధికారులు మున్సిప ల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గోకర్ణేశ్వర వీర హనుమాన్ ఆలయానికి ఉత్సవ పంచలోహ హనుమాన్ విగ్రహం బహుకరణ


విగ్రహాన్ని బహుకరించిన కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా కుటుంబ సభ్యులు

**ప్రజా జ్యోతి రేగోడ్ :**మండల కేంద్రమైన రేగోడ్ లో శ్రీ వీర హనుమాన్ మందిరానికి కల్లేటి శ్రీధర్ గుప్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంచలోహ శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆలయ అర్చకులు మహేష్ కుమార్ స్వామికి అందివ్వడం జరిగింది తాము ఎంతో పుణ్యం చేసుకుంటే తప్పితే ఇలాంటి అవకాశం వస్తుందని, ఆ భగవంతుని ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని మొక్కు చెల్లించుకున్నామని వారి కుటుంబ సభ్యులు అన్నారు. కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా ఇంటి నుండి శ్రీ వీర హనుమాన్ మందిరం వరకు విగ్రహాన్ని శోభాయాత్రగా తీసుకెళ్లడం



జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ప్రజా జ్యోతి వట్ పల్లి:** సనాతన హైందవ సాంప్రదాయంలో గురువుకు విశిష్ట ప్రాధ్యాన్యత చోటుచేసుకుంది యావత్ బ్రహ్మజ్ఞానం పొందాలన్నా ప్రాపంచిక జ్ఞానం పొందాలన్న దానికంతటికీ గురువే మూల కారణం కావున ఆషాడ పౌర్ణమికి వ్యాస పూర్ణిమని గురు పౌర్ణమిగా ప్రసిద్ధికెక్కింది వట్ పల్లి మండల పరిధిలోని దుద్దాల సర్వేశ్వర ఆశ్రమంలో వ్యాస గురు పౌర్ణమి వేడుకలను భక్తులు నడుమ ఘనంగా జరుపుకున్నారు ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి సర్వేశ్వర హంబిక శివయోగి స్వాములవారికి భక్తులుపాదపూజ నిర్వహించారు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి పాదపద్మములకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి స్వామివారి పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు....

దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు...



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాల్లో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద శంకరంపేట లోని మాణిక్య ప్రభు మందిరంలో దత్తాత్రేయ స్వామికి పంచామృతములతో అభిషేకం నిర్వహించి కాషాయ వస్త్రాలు, పూల మాలలతో కిరీటంతో అందంగా అలంకరించారు. వివిధ రకాల అలంకరణలో దత్తాత్రేయ స్వామి శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ పూజారి కృష్ణ శర్మ ఆధ్వర్యంల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు....

## శ్రీనిధి పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అందోలు, జూలై 10, (ప్రజా జ్యోతి):** జోగిపేట పట్టణంలోని శ్రీనిధి హైస్కూల్లో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ సూర్య ప్రకాష్ (ఎస్.పి) ను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం తరుపున పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి మెమొంటోలు అందజేసారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. అజ్ఞానాన్ని పారద్రోలి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే వృత్తిలో తాము కొనసాగుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడానికి అను నిత్యం శ్రమిస్తున్న ఉపాధ్యాయ లోకానికి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సూర్యప్రకాష్, పాఠశాల సిబ్బంది అనిల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కర్ణాటక చిన్నారికి మంత్రి దామోదర చేయూత

-నిమ్స్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించిన మంత్రి

-సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పాప కుటుంబం



**అందోలు, జూలై 10, (ప్రజా జ్యోతి):** తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి మంత్రి దామోదర చేయూతనందించారు. నిమ్స్‌లో ఆ పాపకు ఉచితంగా ఆపరేషన్ చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడే ఓ హొటల్‌లో పని చేసుకుంటున్నారు. చంద్రకాంత్ దంపతుల 8 ఏండ్ల పాప ఐశ్వర్య తరచూ అనారోగ్యం బారిన పడుతుండడంతో, ఆమెను స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చూపించారు. పాపకు గుండె జబ్బు (ఆట్రియల్ సెప్టల్ డిఫెక్ట్) ఉన్నదని, ఆపరేషన్ చేయకపోతే పాప ప్రాణాలకు ప్రమాదం అని అక్కడి డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ కోసం కనీసం 5 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో చంద్రకాంత్ దంపతులు కుంగిపోయారు. కర్ణాటకకు చెందిన కుటుంబం కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు కూడా కర్ణాటకకు చెందినవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి, పాప కండీషన్ గురించి తెలియజేసారు. దీంతో చలించిన మంత్రి పాపను నిమ్స్‌లో అడ్మిట్ చేయించారు. వెంటనే ఆమెకు అవసరమైన ఆపరేషన్ చేయాలని, పూర్తి చికిత్స ఉచితంగా అందించాలని ఆదేశించారు. మంత్రి గారి ఆదేశాలతో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పాప ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4వ తేదీన గుండె వైద్య నిపుణులు గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం పాపకు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో పాపను డిశ్చార్జ్ చేశారు. చంద్రకాంత్ దంపతులు పాపతో వచ్చి గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పాప ప్రాణాలు కాపాడిన దేవుడంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చిన మంత్రి, పాపను అప్యాయంగా పలకరించారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# గురుపౌర్ణిమ సందర్భంగా మార్గదర్శకులకు సత్కారం



**అందోలు, జూలై 10, (ప్రజా జ్యోతి):** గురు పౌర్ణమి సందర్భంగా జోగిపేట పట్టణంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలు చేసి, ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన విద్యార్థులను, వారికి గైడ్ గా వ్యవహరించిన సిద్దేశ్వర్ ని గురువారం ఘనంగా సత్కరించారు. స్కూల్లు, హాస్టల్లు, ఆసుపత్రుల్లో గదులు ఊడ్చే స్వీపర్ల కష్టాన్ని తగ్గించేందుకు ఉపాధ్యాయులు సిద్దేశ్వర్ మార్గదర్శకత్వంలో బరువైన టేబుళ్ళు, బెంచీలు ఎత్తడానికి ఉపయోగపడే డెస్క్ లిఫ్టర్ ఆవిష్కరణ చేసిన కన్సాన్ పల్లి పాఠశాల విద్యార్థురాలు యాదయ్య,కవితల కూతురు ఏ.స్రవంతిని, రైతులకు ఎంతో ఉపయోగకారిగా ఉండే గ్రౌండ్ బ్రేకింగ్ ఆవిష్కరణను చేసిన బోజిరెడ్డి, నర్సమ్మల కుమారుడు దీపక్ రెడ్డిని, వారి గైడ్ సిద్దేశ్వర్ ని షాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గురువు అంటే ఇతరులకు మార్గం చూపేవారని, అజ్ఞానాన్ని అంధకారాన్ని తొలగించే వారని అన్నారు. కొత్త ఆవిష్కరణలు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థులను వారికి గైడ్ గా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు సిద్దేశ్వర్ ను సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భగవాన్ సత్య సాయి ఆశీస్సులతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు భవిష్యత్తులో మరిన్ని చేసి, తోటి వారికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.



**రాయపోల్ జూలై 10. ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం సాయంత్రం రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వీజ్ హమ్మద్ లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పేద ప్రజల పక్షాన ఉంటూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ప్రజలు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సహకారంతో సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన ఘనత డాక్టర్ యాదవ రెడ్డికి దక్కిందన్నారు. గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మునుముందు జరుపుకొని ప్రజల కోసం సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాల పంపిణీ



**అందోలు, జూలై 10, (ప్రజా జ్యోతి):** మండలంలోని మన్నాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హామీ పత్రాలను గురువారం పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పద్మనాభరెడ్డి, యువజన కాంగ్రెస్ అందోల్ నియోజకవర్గ నాయకులు మల్లేశం లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని 18 నెలల కాంగ్రెస్ పాలనలో 16ఇందిరమ్మ ఇండ్లు మన గ్రామానికి వచ్చాయని, ఇండ్లు లేని వారు ఎవరైనా నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉంటే పార్టీలకు అతీతంగా తప్పకుండా వారికి ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో మన గ్రామానికి మొదటి విడతగా 16 ఇండ్లు మంజూరవగా వాటి నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందడంలో తత్సారం జరగదని అన్నారు. డ్వాక్రా మహిళలకు 10 లక్షల ప్రమాద బీమాను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, సన్న బియ్యం వంటి ప్రజాకర్షనీయమైన పథకాలు కొనసాగుతున్నాయని వాటిని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తలైన మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడిని ఖండించిన దండోరా నాయకులు......

ఎబిజిలీపూర్ ఘటనపై ఆగ్రహం వ్యక్తం.



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 10 :** ఆకారణంగా దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు.జిల్లా నాయకులు ఉషనగల్ల మురళీ,శివన్నగారి ఎల్లంతో కలిసి మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో దళితేతరుల దాడిలో గాయపడిన దళిత కుటుంబం పెద్దోళ్ల ఆశయ్య,శ్యామల కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.దళితులపై దాడి ఘటనను దండోరా నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా మాసాయిపేట యాదగిరి మాదిగ మాట్లాడుతూ కాయ,కష్టం చేసుకుని బ్రతుకున్న దళితులను చూసి ఓర్వలేకనే బిజిలిపూర్ గ్రామంలో దళితేతరులు దళితులపై మూకుమ్మడిగా దాడి చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు పూటల తిని బ్రతికితే ఓర్వలేక,డబ్బు,పలుకుబడిని ఉపయోగించుకుని,కంపెనీలలో కాంట్రాక్ట్ లు పొంది లబ్ధిపొందుతున్న కొందరు దళితేతరులు దళితులపై దాడి చేసి గాయపరిచారని ఆయన మండిపడ్డారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి బిజిలిపూర్ దళిత కుటుంబంపై మూకుమ్మడి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గురువులను గౌరవించడం అందరి బాధ్యత

బిజెపి మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమారెడ్డి


**సిద్దిపేట, జూలై 10, ప్రజాజ్యోతి:** గురువులను గౌరవించడం అందరి బాధ్యత అని బిజెపి మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమారెడ్డి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి శిశుమందిర్ లో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించి పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువును గౌరవించి, దేవుడిగా కొలిచే ఏకైక దేశం భారతదేశం అని, ప్రపంచానికి అష్టాదశ పురాణాలను అందించిన మహర్షి, మానవ జీవన విలువలను మహోన్నతంగా గీత రూపంలో అందించి, వేదాల, ఉపనిషత్తుల సారాన్ని పురాణాలుగా అందించిన ఆది గురువు వ్యాస భగవానుల జన్మదినమైన ఆషాఢ శుద్ధ పౌర్ణమి నాడు మన దేశంలో వ్యాస పౌర్ణమిగా, గురు పౌర్ణమిగా జరుపుకొంటామని అన్నారు. ప్రతి ప్రకాశింపజేసేటువంటి గురువును మన సంస్కృతిలో దైవస్వరూపంగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులందరు తమ గురువులను గౌరవించాలని, వారి మార్గదర్శకంలో నడవాలని, గురువు మాట విని, గురువు ద్వారా విద్యను పొంది సన్మార్గంలో నడిచే విద్యార్థుల జీవితం లో బాగుపడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధానాచార్యులు మోతుకు నరేష్ కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పాలనలో పేదోళ్లకు ఇండ్లు

ఎర్రబోయిన రాజిరెడ్డి

**సిద్దిపేట (ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామని అన్నారు. గురువారం రోజు సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డ్ నర్సాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు, తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతి ఒక్కరికి, రెండవ విడతలో న్యాయం చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ అనేక పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. 200యూనిట్ల కరెంటుతో పాటు, 500 కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లతోపాటు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజారెడ్డి ఓ బి సి పట్టణ ప్రధాన కార్యదర్శి,శ్రీనివాస్ గౌడ్ వార్డ్ అధ్యక్షులు నాయిని సాయిమల్లు ఉపాధ్యక్షుడు బండారి కనకరాజు బండారి లింగం బండారి తిరుపతి మోత్కూరి శ్రీనివాస్ మోత్కూరు కనకయ్య యాదగిరి మల్లేశం రవి వార్డ్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు




# రాయపోల్ ఎస్ఐ మానసకు అభినందనలు

ఎస్ సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రజా సేవకురాలు సుల్తానా ఉమర్

**రాయపోల్ జూలై 10 ప్రజా జ్యోతి** నూతనంగా రాయపోల్ మండల ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కుంచం మానసను శాలువాతో సత్కరించి స్వాగతం పలికడం జరిగిందని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మానస ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసుకొని మొదటి పోస్ట్ రాయపోల్ మండలానికి వచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ మా ప్రాంతంలో మహిళ ఎస్ఐగా విధులు చేపట్టడం మొదటిసారి అని, ఎంతో మంది మహిళలకు మీరు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, మిమ్మలిని ఆదర్శంగా తీసుకోని మహిళలు పోలీస్ ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటున్నాను. ప్రజలందరి సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని శాంతి భద్రతలు పరిరక్షణలో మేమందరం సహకరిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ మానస మాట్లాడుతూ సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ తరపునా చేస్తున్న సామాజిక ప్రజా సేవా కార్యక్రమాలను తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి సేవ చేసే ఆలోచన అందరికీ ఉండదని అలా ప్రజాసేవలో నడుస్తున్న మీకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## నిద్రిస్తుండగా పాము కాటుతో వ్యక్తి మృతి...



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 10:** ఇంట్లో నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొట్టాల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొట్టాల గ్రామానికి చెందిన మద్దూరు నర్సిములు కూలీ పనులు చేస్తూ తన తల్లి రాజమ్మతో కలిసి నివసిస్తున్నాడు.ఈనెల 9న అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న నర్సిములుకు ప్రమాదవశాత్తు ఏదో కరిచినట్లు అనిపించగా నిద్ర లేచి చూసేసరికి ఒక కట్ల పాము కనిపించగా, ఇంట్లోకి వచ్చిందని పామును కట్టెతో చంపేసినాడు.కాని అప్పటికే పాము నర్సిములు కరిచిన విషయం అతను గ్రహించక మళ్లీ ఇంట్లోకి వెళ్లి పడుకున్నాడు. నిద్రలోనే నర్సిములు నురగలు కక్కుతూ చనిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు.ప్రమాదవశాత్తు పాము కాటుతో మరణించిన నర్సిములు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## వడ్డేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు ఎల్ఈడి టీవీని బహుకరించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపోల్ జూలై 10 ప్రజా జ్యోతి:** సాధారణంగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విద్యార్థుల అవసరాల ను గమనించి పాఠశాలకు 27వేల రూపాయలు ఖర్చు చేసి టీవీని బహుకరించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ తరగతులు వినియోగానికి టీవీ చాలా ఉపయోగపడుతుందన్నారు. తన జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు టీవీ బహుకరించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఉపాధ్యాయులు పాఠశాలకు తన వంతుగా ఎంతో కొంత సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో బేగంపేట వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీఆర్పీలు స్వామి యాదగిరి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ లక్ష్మారెడ్డి ని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**హుస్నాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ నూతన ఎస్సై లక్ష్మారెడ్డిని గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్ఐ ని కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాంతాల శివారెడ్డి, కొండపర్తి నగేష్ చారి, పోచవేని శ్రీశైలం యాదవ్, పచ్చిమట్ల రాకేష్ గౌడ్, మడప పెద్దిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కట్టుకునేటోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు

– జిల్లా కలెక్టర్ హైమావతి



జగదేవపూర్: జూలై 10(ప్రజాజ్యోతి) ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఇల్లు కట్టుకోవడానికి సుముఖంగా లేనివారు గ్రామ సభ నిర్వహించి వారి దగ్గర లెటర్ తీసుకొని వారి స్థానంలో అర్హులై నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మండల అధికారులను ఆదేశించారు. గురువారం జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జగదేవ్ పూర్ గ్రామంలో 42 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని 17 మంది గ్రౌండింగ్ అయ్యాయని11 మంది కట్టుకోని వారు ఉన్నారని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. .ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇళ్లు మొదలు పెట్టాలని తెలిపారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖంగా లేనివారినీ గ్రామ సభ పెట్టీ తగు కారణాలు అడిగి కట్టుకోని వారి దగ్గర నుంచి లెటర్ రాయించుకుని మిగత లబ్ధిదారులు వితంతువులకు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. కట్టుకునే ఇల్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని అంతే వేగంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని లబ్ధిదారులకు సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలా, ఎంపీడీవో రాం రెడ్డి, ఎంపిఓ ఖాజా, ఆర్ ఐ ఫహీద్, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
మెనూ ప్రకారం భోజనం అందించాలి
ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం
అందుబాటులో ఉండి వైద్యం అందించాలి
హాస్పిటల్ చుట్టూ పిచ్చిగడ్డిని తొలగించాలి
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
జిల్లా కలెక్టర్ హైమావతి



జగదేవపూర్: జూలై 10(ప్రజాజ్యోతి) జగదేవ్ పూర్ మండలంలోనీ తీగుల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు ఆకస్మిక తనికీలు నిర్వహించారు. తీగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. డ్యూటీ డాక్టర్ లేరని ఆరా తియ్యగా వట్టిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు కు వెళ్ళారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోగులకు వైద్యం అందించడం డాక్టర్ ముఖ్యమైన విధి అని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు రోజు 9 గంటలకే ఆసుపత్రిలో ఉంటూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వైద్యం విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, లోపల అన్ని పరికరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్ వెరిఫై చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని సదుపాయాలు పిఎచ్చి లో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ కలెక్షన్ లేదని తెలుపగా విద్యుత్ శాఖ అధికారులు తాత్కాలికంగా కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు తెలిపారు. తరచూ పిహెచ్చి ని మండల అధికారులు పర్యటించి రోగులకు అందించే సేవలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్ సీ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో చెట్లపొదులు తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. తీగుల్ గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంట చేయడంలో ఆలస్యం, వాటర్ వృధాగా పోయిన పట్టించుకోవట్లేదని వంట సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం రోజు వంట చేయట్లేదని ప్రిన్సిపల్ వంట సిబ్బందిపై కంప్లైంట్ చేయగా మెనూ ప్రకారం వండకపోతే విధుల్లో నుండి తొలగించాలని నిర్లక్ష పనులు సమాధానాలు తెలిపితే ఉపేక్షించేది లేదని ప్రిన్సిపల్ కి తెలిపారు. ఎంపీడీవో రోజు మానిటరింగ్ చెయ్యాలని ఈ రోజు మెనూ పాటించట్లేదని స్కూల్ రిజిస్టర్ లో రాసి ఆ రిపోర్ట్ ను డిఈఓ కి పంపించాలని తెలిపారు. తీగుల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం లో మెనూ ప్రకారం పెట్టట్లేదని ప్రిన్సిపల్ పై అగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల పట్ల సహృదయ భావంతో వెలగాలని తన సొంత పిల్లల్లాగా చూసుకోవాలని తెలిపారు. నాలుగో తరగతిలో ఏకలవ్య పాఠం గూర్చి పిల్లలను పలు ప్రశ్నలు అడిగారు. గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని చదవాలని సబ్జెక్టును అర్థం చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ లో మెనూ పాటించట్లేదని రిపోర్టు రాయాలని ఎంపీడీవోకు సూచించారు. 21 సంవత్సరాల నుండి టీచర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బాల్ రెడ్డి ఇంకను పాఠశాలలో బోధిస్తున్నందుకు భావితరాలకు మీరు ఒక ఆదర్శమని వారిని అభినందించారు. తిగుల్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం-1 నీ జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు భోజనం అందించాలని ఆయాకు తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. పిల్లలను ప్రేమగా చూడాలని పూర్వ ప్రాథమిక పాఠశాల లో అందించాల్సిన పాటలు, చాట్స్ ఇలా అన్ని యాక్టివిటీస్ పిల్లలతో చేయించాలని టీచర్ కి తెలిపారు. తీగుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 43 ఉంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు పత్రాలు పంపిణీ చేశారని ఇప్పటివరకు 22 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్కు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన అజిమా లడ్డు మియా, స్వర్గం విజయలక్ష్మి వారి ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత కాలంలో వేగంగా పూర్తి చేయాలని అంతే వేగంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందనివారికి హామీ ఇచ్చారు. ఇసుక స్లిప్పులు లబ్ధిదారులకు మాత్రమే అందజేయాలని, అక్రమంగా ఇందిరమ్మ ఇళ్లకు చెప్పి వేరే చోటుకు మళ్ళిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ నీ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ నిర్మల, ఎంపీడీవో రామిరెడ్డి, పోలీసు మరియు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో నూతన మెనూ పాటించాలి

– జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



జగదేవపూర్: జూలై 10(ప్రజాజ్యోతి) పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ తప్పనిసరి పాటించాలని డీఈవో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్, గొల్లపల్లి, మోడల్ పాఠశాల, హాస్టల్ ను సందర్శించారు. పాఠశాల విద్యా బోధన వసతుల పట్ల అడిగి తెలుసుకుని, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అలాగే హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిఇఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో జిల్లాలోని అన్ని పాఠశాలను సందర్శించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో వసతులపై ప్రత్యేకంగా శ్రద్ద పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కల్పించనున్నట్లు వివరించారు. అలాగే అన్ని పాఠశాలలో నూతన మెనూ అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదర్శ హాస్టల్ లోని తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మాధవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్లీవరాజు, కెజీబీవి ప్రత్యేక అధికారి స్రవంతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మవీర యోగ శిక్షకురాలు అనిత కు ఘన సన్మానం



హుస్నాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని ధర్మ వీర యోగ శిక్షణ శిబిరంలో శిక్షకురాలు అయిలేని అనిత ను గురుపౌర్ణమి సందర్భంగా గురువారం యోగా సాధకులు ఘనంగా సన్మానించారు. గత రెండు సంవత్సరాల నుండి హుస్నాబాద్ పట్టణంలో ప్రతిరోజు ధర్మ వీర యోగా శిక్షకురాలు యోగా నేర్పడం జరుగుతుందని వెల్లడించారు.ధర్మవీర యోగ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలందరూ మైదాకు నూరి పెట్టుకోవడం ఒక సంప్రదాయంగా భావించి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. పండ్లు, స్టీల్ గ్లాసులో రాగి జావా పోయడం పర్యావరణాన్ని కాపాడడం కోసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత, మాజీ కౌన్సిలర్ బోజు రమాదేవి, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.